

# బలి పశువు

**పి.వి.బి.ఎస్. మూర్తి**

సీసాలోని విస్కీని అయిదు గ్లాసుల్లోను నింపుతూ అన్నాడు సంతోష్.

"పూవుకు తావి, కంటికి రెప్పలాగే మధువుకి మగువ తోడు లేకపోతే అందం లేదు గురూ! అయినా ఈ పార్టీ ఎరేంజ్ చేసినవాడివి, ఆ మాత్రం ఎరేంజ్ చెయ్యలేకపోవటం మన యూనియన్‌కే ఇన్‌సల్ట్ గురూ!"

"కరెక్ట్, వెరీ ఇన్‌సల్ట్ గ్రేట్ ఇన్‌సల్ట్ ఇంతవరకూ ఇలాటి పార్టీలు మన కలవాటు లేదు ఇప్పుడిలా అలవాటు చేసుకోకూడదు" అంటూ పెదాల దాకా పోనిచ్చిన గ్లాసును మగువ లేనందుకు నిరసనగా టేబిల్‌పై పెట్టేశాడు పాణి మిగతా ముగ్గుర్నీ చూసి, "ఫ్రెండ్స్ ఇలాటి పార్టీలో మీకేమైనా సంతృప్తి కలుగుతుందా? పురాణాల్లో దేవేంద్రుడు కూడా రంభా, ఊర్వశు లెవరూ ప్రక్కన లేకుండా మధువును సేవించాడా? అలాగే ఏరాజ్యంలోనైనా, ఏరాజైనా, ఏమంత్రయినా ఏ రాజకీయనాయకుడైనా మగువ ప్రక్కన లేందే పార్టీ జరుపుకున్నారా? ఆలోచిం

చండి, ఇలాటి పార్టీలెందుకు చేసుకుంటాం? వినోదానికి ఆడది ప్రక్కని లేకుండా ఏం వినోదం? ఆలోచించండి ఈ పార్టీ నేను మాత్రం అంగీకరించను ఈ విషయంలో సంతోష్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను వాడ్డుయూ సే మిష్టరానంద్?'' అని అన్నాడు

''కరెక్ట్ మేవూ, ఈ పార్టీని అంగీకరించలేం ''

మిగతా ఇద్దరూ కూడా పెదాలదాకా పోనిచ్చిన విస్కీ గ్లాసుల్ని టేబిల్‌మీద పెట్టేసారు మళ్లీ వినోద్‌కుమార్‌కి అది ఒక రకంగా అవమానంగా అనిపించింది ఆత్మాభిమానం దెబ్బ తిన్నట్లుగా బాధ పడ్డాడు

''ఫ్రెండ్స్ ఒక్కసారి నా మాట వినండి కొన్ని కారణాలవల్ల మీ కోరిక నెరవేర్చ లేకపోయాను ఇవాల్టికిది కానీయండి ప్లీజ్ ''

''నో నో ఇఫ్ యూ డోంట్ మైండ్ మేం నిజం చెపుతున్నాం మాకేం రుచిలేదిందులో'' కళ్ళలోంచి ఎర్రని యవ్వనపు సెగలు కక్కుతూ అన్నాడు సంతోష్

''ఓ కే అలాగే కానివ్వండి జెస్ట్ హూఫెనవర్ టైమ్‌లో నేను మీ కోరిక తీరుస్తా '' అంటూ గ్లాసును పెదాల కానించి, గ్లాసులోని విస్కీని గడగడా త్రాగాడు. మిగతా ఫ్రెండ్స్‌ను చూస్తూ అన్నాడు మదన్

"ఏం సంతోష్ వాటీజ్ యువరొపీనియన్ అంతవరకూ వెయిట్ చేదామంటావా?''

"ఓ కే. నో నో వై అన్ నెసర్లీ లెటజ్‌స్టార్ట్ అవర్ పార్టీ. (డ్రింక్స్)'' అంటూ నలుగురు గ్లాసుల్ని ఛీర్స్ తీసుకొని విస్కీని సేవించారు ప్రక్కనున్న సీసాలోంచి విస్కీని మళ్లీ గ్లాసులో పోసుకుని మంచినీళ్ళు త్రాగినట్లు త్రాగి గ్లాసు క్రింద పెట్టాడు సంతోష్

''మిష్టరానంద్, మీరు నాతో రాగలరా'' అన్నాడు వినోద్

''సంతోషంగా'' అంటూ చేతిలో గ్లాసును క్రిందపడేసి లేచాడు ఆనంద్

''మిష్టర్ వినోద్ ఆలస్యం చెయ్యొద్దు ''ఆకలి'తో ఉన్నాం'' అన్నాడు సంతోష్

సంతోష్ మాటలు వినిపించుకోకుండానే కారు దగ్గరకు వెళ్ళి తలుపు తీసి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు వినోద్, ప్రక్కగా ఆనంద్ కారు రివ్వున దూసుకుపోయింది.

గ్లాసులో మళ్ళీ మందు నింపుకోబోతున్న సంతోష్ చేతులు సీసానలాగే వుంచేసాయి యాంత్రికంగా అతడి మస్తిష్కంలో ఆలోచనలు ముసురుకున్నాయ్.

'తనెవరు? తన తాహతేమిటి?

వీళ్లతో తనకు పరిచయాలేమిటి?

తన మాటల కంత విలువెందు కిస్తున్నారు వీళ్లు?

వీళ్లెవరికీ బాధల్లేవు, బెంగల్లేవు, బాధ్యతల బరువుల్లేవు ఒకడు కోట్లకు వారసుడు కాబోతున్నాడు ఒకడు కాబోయే మినిష్టరు కుమారుడు ఇకనేం? ఒక రాష్ట్రాన్ని తినొచ్చు ఒకరు సుగర్ ఫ్యాక్టరీ అధికారి ఇంకోడు కరెన్సీలను తయారు చేసుకోగలడు!



'హారతి' లో కృష్ణంరాజు, భారతి

వీళ్ళ తండ్రులు పదేసిమంది పెళ్ళాలకి మొగుళ్లు వీళ్లు పాతికమంది కొతారు కాపోతే హైద్రాబాద్ నవాబుల్లాగా వందల మంది, వేలమందితో కులకగలరు తగ లణ్ణీ వాళ్ళకేం ఖాతర్లేదు వాళ్ళ డబ్బు తరిగిపోదు వాళ్ళ మేడలు కూలిపోవు వాళ్ళ సంసారాలు నాశనం కావు వాళ్ల ఆస్తులు హరించుకుపోవు వాళ్లు తల్చు కుంటే కొండమీది కోతిని చ వాళ్ళని పుట్టించిన బ్రహ్మని పాదాక్రాంతుల్ని చేసుకోగలరు దేవేంద్రుడి పక్కలో శచీ దేవిని లాక్కు రాగలరు

మరి తను.

తనకేముంది? తనకి తండ్రి లేదు తండ్రి గడించిన ఆస్తి లేదు హోదాలు వలాయించడానికి అధికారం లేదు!

కాని—తన చుట్టూ ఆశలు నిర్మించు కొని, తననో గొప్పవాడిగా తయారు చేయాలని, అహర్నిశలు కష్టపడి డబ్బు సంపాదించే అక్కమాత్రం ఉంది!

మరి తను చేస్తున్నదేంటి?

తన అక్క ఆశలు నెరవేరేదెప్పుడు?

తనెందు కిలా దిగజారిపోతున్నాడు?'

''వాట్ వాట్ మిష్టర్ సంతోష్. వాటార్యూ థింకింగ్ ఎబౌట్? కాసీ అప్పుడే ఏదో దిగులు కనిపిస్తోంది ముఖంలో పరీక్షలు దగ్గర పడుతున్నా యనేగా? నువ్వెప్పుడూ ఇంతే నాన్సెన్సు. చదువు చదువు వెధవ చదువు ఏం చదువులోయ్. ఏం విద్యాలయాలు మనవి? హైస్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీలు అన్నీ రాజకీయాలతో మురిగిపోయి.

ముక్కిపోయి వున్నాయి లెటిట్ బి స్మాష్. డోంట్ థింక్ ఆఫ్ దట్? నాన్ సెన్స్ కానీ '' అంటూ గ్లాసును మరి కొంచెం ముందుకు తోసిన చక్రపాణి మాటలకు మళ్లీ ఈ లోకంలో పడ్డాడు సంతోష్

చక్రపాణి మాటలలో ఎంతో యదార్ధం కనిపించిందతడికి.

'తనను తాను పూర్తిగా మరిచిపోవాలి!

తన కిప్పుడేం లోటు? తనకి పెద్దపెద్ద భవంతులు లేకపోయినా, ఆస్తుల్లేకపోయినా వాటికి వారసులైన స్నేహితులున్నారు తను కావాలన్నది తెచ్చి పడేసే కుబేరు లున్నారు మరి తనెందుకీ డర్టీ ఎట్మాస్ఫియర్ గురించి ఆలోచించాలి నో నో... వీల్లేదు ' అనుకుంటూ గ్లాసును నోటి దగ్గరకు తీసుకున్నాడు

* * *

కారు రోడ్డుమలుపు తిరుగుతోంది

జనం అక్కడక్కడ తిరుగుతున్నారింకా

చిన్నచిన్న చినుకులు ఉండి ఉండి పడుతున్నాయి మరో ఘడియలో వాన వచ్చే సూచనలని తెలియజేస్తున్నాయి దట్టమైన మేఘాలు. కళ్లను కప్పే కామంలాంటి చీకటి రోడ్డు నిండా లైట్లారి మళ్లీ వెలుగుతున్నాయ్.

''వినోద్ ఆలస్యం అయిపోతోంది ఎక్కడైనా బుక్ చేస్తే పోయేదిగా''

''నో. ఇవాళ నేననుకున్నంత మంచి పార్టీ యివ్వాలంతే ..లేకపోతే ఇంతైనాక నాకు గ్రేట్ ఇన్సల్ట్'' అంటూ పాంటు జేబులోంచి సిగరెట్ పాకెట్ని తీసి తానొకటి తీసుకొని, ఆనందకొకటి అందించాడు.

''గురూ! సంతోష్ తెచ్చిన వారికంటె యంగ్ లేడీని పట్టి తీసికెళ్లా లీరోజు. కాకపోతె వందలు వేలైనా తగలడనీ'' అంటూ కారుని మరో మలుపు తిప్పాడు

చినుకులు బట్టల్ని తడిపేటంతగా మారాయి

జనం చేరవలసిన చోటుకు చేరుకుంటున్నారు ఆతృతతో

కారు నెమ్మదిగా పోతోంది

టైము తొమ్మిదిన్నర దాటిపోతోంది

కారు మరో ఫర్లాంగు ముందుకు పోయింది వినోద్ కళ్లలో కాంతిరేఖ తళుక్కుమంది. కారు వెలుతురులో పాతికేళ్లు నిండినట్టుగా ముగ్ధమోహనంగా మెరిసిపోయే స్త్రీఆకారం తడిపిన బట్టలతో తెల్లటి పాలభాగాన తుమ్మెదల్లాంటి నల్లటి ముంగురులు. తామరాకు మీద నీటిబొట్టులా ముఖం మీద మెరసి పోతున్న వర్షపు చినుకులు దేవలోకం నుంచి వూడి పడిన దేవ కన్యలా, రంభలా, ఊర్వశిలా అందానికి అవయవా లొచ్చినట్లు ఆమె చేతిలో కొన్ని కాగితాలు

''ఆనంద్' గ్రేట్ పార్టీ '' అంటూ కారుని ఆమెకు ముందుగా తీసికెళ్ళి సడన్ బ్రేక్ వేశాడు ఆమె తప్పుకుంది కంగారుగా డోర్ తలుపు తీసుకొని ఇవతలికి వచ్చి. ''వాట్ మేడమ్ తడిసిపోతున్నట్టున్నారు కారెక్కండి ఎంతవరకో చెప్తే డ్రాప్‌చేస్తాను '' అన్నాడు వినోద్

''థాంక్సు అవసరంలేదు. నేను నడిచి

వెళ్ళిపోగలను '' అంటూ తప్పించుకొని వెళ్ళిపోబోయిందామె

''అనవసరంగా మొఖమాట పడిపో తున్నారు రండి ఏరేం భయపడ నవ సరం లేదు '' ఆనంద్ అన్నాడు చేతిలో సిగిరెట్ నీ దూరంగా విసిరేస్తూ

''ప్లీజ్ నాకేం మొఖమాటం లేదు నన్ను పోనివ్వండి '' అంటూ చిరాకు, భయం మిళితమైన స్వరంతో అందామె

ఆమె కళ్లల్లో, పులినోటికి చిక్కిపో బోతున్న మేకపిల్ల కళ్ళలోలాటి భయం

''రండి మేడమ్ సిగ్గుపడితే ఎలా?'' ఆమె చేతిని పట్టుకొని కారులోకి లాగి గట్టిగా తలుపేసి కారుని వేగంగా పోని చ్చాడు ఆనంద్ ఆమెని రెడుచేతులతో గట్టిగా పొదివి పట్టుకున్నాడు నక్కనోట్లో సగం ప్రాణంతో గిలగిలా కొట్టుకుంటున్న కోడిపెట్టలా అరుస్తోందామె.

''వదలండి విడిచి పెట్టండి. ఏమిటీ రాక్షసత్వం?'' ఇంకా ఏవేమో

''ష్ గొడవ చేయకు '' ఒకచేత్తో డ్రైవ్ చేస్తూ, మరోచేత్తో ఆమె నోటిని గట్టిగా మూసాడు వినోద్

కారు చేరవలసిన చోటు చేరుకున్నాక గట్టిగా హారన్ నొక్కాడు అతడి కళ్లలో అవ్యక్తమైన ఆనందం ఏదో మహోద్భ తాన్ని సాధించిన వానిలా, భగవంతుణ్ణి తెలుసుకున్న భక్తునిలా, పొటాషియం సైనేడ్ రుచి చూసాక చావకుండా బ్రతికే వున్న సైంటిష్టులా, అతడి కళ్ళలో అవ్య క్తమైన ఆనందం!

కారు హారన్ గట్టిగా నొక్కాడు మళ్లీ [illegible]

తగా గదిబయట కొచ్చారు

''మిష్టర్ చక్రపాణి హరియ ఈమెని లోపలికి తీసికెళ్ళండి ఆ అర్జంటు, ఇమ్మీడియట్ ఈ త్వ కంగారుగా అంటున్నాడు వినోద్ రక్కుతోంది, తన్నుకుంటోంది డానికి ప్రయత్నిస్తోంది అగ్నిలో భంలా కొట్టుకుంటోంది, కెక వెయ్య కుంటోంది కాని వారి కబంధ హ ఆమె నోటిని గట్టిగా మూస్తున్నా ఆమె నోరు నొక్కుకు పోతోంది కొంత సేపటికి ఆమె స్పృహ కో యింది. అంతా ఆమెను లోనికి తీ పోయారు కారు షెడ్లో పెట్టి వచ వినోద్

''వాట్ మోహన్ ఏరీజ్ ఎ సంతోష్?''

''నో అతడికి తెలివి లేదిప్ప డోసెక్కువై '' ఇంచుమించు ఆ కూడా అవే స్థితిలో వున్నా తూలిపోత శరీరాన్ని కొద్దిగా అదుపులో పెట్టుకు అన్నాడు.

''లేపండి త్వరగా ''

''తరువాత లేపవచ్చు ''

''దట్సాల్ ''

* * *

ఆమె జీవితం దగ్ధమైపోయింది మోహపాశం ఆమెకు ఉరిత్రాడైంది

వారి కామ హోమంలోకి ఆమె ధయిపోయింది

వారి కామ యాగానికి ఆమె బలి వైంది'

* * *

'సంతోష్ సంతోష్ త్వరగా లే
డ్ డోంట్ మేక్ లేట్'' అన్నాడు
క్ అతడు చేసిన ఘనకార్యం
శ్యంగా చూడవలసింది సంతోష్. బద్ధ
వొళ్ళు విరుచుకుంటూ లేచాడు
ోష్ లేస్తూనే "వాట్ వినోద్ వై
య్ సో లేట్ '' అన్నాడు విసుగ్గా
చూసుకుంటూ

'నా లేటేం లేదు మేమంతా పార్టీ
ుకున్నాం మిగిలింది నువ్వే'' మదన
గాన్ అన్నాడు

'నిజంగా ఈ రోజు మనం అదృష్ట
ులం. ఇంతవరకూ అలాంటి సుందరిని
ు వుండవేమో'' వినోద్ మాటలు
ున్న అతణ్ణి ఏదో విద్యుత్తు లాటిది
ంచగా ఒక్కసారి లేచి,

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

"నా లేటసలు లేదు. ఎక్కడ చూపె
ట్టండి'' అంటూ వినోద్ చేయి చూపిన
దిశగా వున్న గదిలోని కెళ్ళి రెండు తలు
పులని దభాలున మూసాడు

గదిలో పెద్ద మంచం మంచానికి తల
వేపు. కాళ్ళ వేపు పెద్ద పెద్ద అద్దాలు
మంచం మీద అందమైన అప్సరస.
ముఖంమీద చిందర వందరంగా పడిన
జుట్టు. అర్ధనిమీలిత నేత్రాలు. అర్ధ నగ్న
శరీరం. అచేతనంగా ఆమె!

మత్తుగా ఆమె పక్కన చేరాడు


రెండు చేతులతో ఆమెను కౌగిట్లో
చేర్చుకో బోయాడు

ఆమె నోసారి తీక్షణంగా చూసాడు.

అంతే!

అతను కౌగిలించుకో లేదు ఆమెను
ముద్దు పెట్టుకోలేదు ఆమె మీదకి వొరగ
లేదు తాకలేదు అలానే అలానే వుండి
పోయాడు స్థాణువులా శిల్పంలా, కొయ్య
బొమ్మలా

అతడి కళ్ళు చూసే శక్తి కోల్పోతు
న్నాయి అతడి నరాలు పట్లు సడలిపోతు
న్నాయి అతడి రక్తం గడ్డ కట్టుకు
పోతోంది అతడిలో చైతన్యం నశిస్తోంది.
అతడి బుర్ర తిరిగి పోతోంది గుండెల్లో
లక్షలు. కోట్లు శూలాలు దిగిపోతున్నాయి
నెత్తి మీద రాళ్ళ వర్షం కాదు పిడుగుల
వర్షం అతడున్న చోట అలాగ పాతాళం
లోకి హొచ్చుకు పోతోంది అతడి పైన
ఆకాశం విరగబడి పోతోంది అతడిచుట్టూ
వున్న మనుషులు. చెట్లు. పక్షులు. ప్రకృతి
రంగుల రాట్నంలా గిర్రున తిరిగి




పోతోంది అతడి చుట్టూ ఎవరో గోతులు తవ్వుతున్నారు అందులో తన చేయి కూడా కలుస్తోంది. అందులోకే కూరుకు పోతున్నాడు అతడు. అతడి సంతోషం అతణ్ణి కాలుస్తోంది అతడి కామం అతణ్ణి దహిస్తోంది, అతడు చేసిన పాపాలు అతణ్ణి విరుచుకు తింటున్నాయి

మంటలు మంటలు అతడి చుట్టూరా ఎలా వున్నాడో.ఏం చేస్తున్నాడో.ఏమిట తున్నాడో తెలియని అయోమయస్థితి అతడు,

"అ క్కా!!!" దిక్కులు పిక్క టిల్లేలా భూకంపం వచ్చి చరాచర ప్రప చం పెద్ద రొదతో కూలిపోతున్నట్లు పి గులు పడుతున్నట్లు పెద్దగా అతని గొంత

"భోగలాలసతకు అలవాటుపడి, కర్తవ్య నిర్వహణ మరచి కేవలం 'ఆనందం'_అది ఏ రకానిదైనా గాని_అనుభవించడమే కార్యక్రమంగా ఎందరో 'సంతోషి'లున్నారు తమవల్ల మరో వ్యక్తి చిత్రహింసకు గురి కాబడుతున్నప్పుడు_'తమవాళ్ళు' ఒకరెవరో అలాంటి పరిస్థితులలో చిక్కు కొంటే ఏమౌతుంది అన్న చిన్న ఆలోచన చాలు మనుషులు సంస్కార వంతంగా మారడానికి కాని 'కామం' కళ్ళు కప్పినప్పుడు ఆమాత్రపు చిన్న ఆలోచనకూడా రాకపోవడం జరుగుతూంది మీ ఆనందంకోసం 'పరుల'ను హింసించే మహాశయులారా! ఆ 'పరుల'లో మీ వారుంటే మీరెంత బాధపడాలో ఆలోచించుకోనండి! అన్యాయాలకు పాల్పడ కండి స్వచ్ఛమైన జీవితం సాగించండి"

★